www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -103 మంగళవారం 28 జులై 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు 8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## గందరగోళం మధ్యే సభ ముందుకు

# పేపర్ లీకేజ్ సవరణ బిల్లు

**పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన - మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు**

**బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ -బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్**





**న్యూఢిల్లీ,జూలై 27. (ప్రజావినికిడి):**
పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో**మిగతా 2లో...**

## ఎల్‌నినోపై అవగాహన

# కల్పించండి

**: సీఎం చంద్రబాబు ఆదేశాలు**



**ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్న సీఎం**

**ప్రత్యామ్నాయ పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలని సూచన**

**ప్రజల అంచనాలకు అనుగుణంగా ఉద్యోగుల పనితీరు మారాలని స్పష్టీకరణ**

**విద్యార్థుల మానసిక ఆరోగ్యం కోసం నిపుణుల సేవలు తీసుకోవాలని ఆదేశం**

**పనితీరుపై క్షేత్రస్థాయి అభిప్రాయాలను అధికారులకు వివరించిన సీఎం**

**అమరావతి,జూలై 27.(ప్రజావినికిడి):**
ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండనుందన్న అంచనాల నేపథ్యంలో, రైతులను అప్రమత్తం చేసి వారికి పూర్తిస్థాయిలో అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో ప్రచార **మిగతా 2లో...**

## మళ్లీ ఆందోళన

# చేపడతాం

**కేంద్రం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోంది**

**కొనసాగుతున్న పోలీసు చర్యపై కేంద్రానికి సీజేపీ అల్టిమేటం**



**న్యూఢిలీజూలై 27. (ప్రజావినికిడి):**
కేంద్ర ప్రభుత్వం ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని, అలాగైతే మళ్లీ ఆందోళన చేపడతామని కొనసాగుతున్న పోలీస్ చర్యపై కేంద్రానికి సీజేపీ అల్టిమేటం జారీ చేసింది. విద్యార్థుల నేతృత్వంలో జరిగిన ఆందోళనలో నిరసనకారులను నిర్బంధించడం, అరెస్టు చేయడంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, వారికి న్యాయపరమైన మద్దతు అందించడానికి, సాక్ష్యాలను భద్రపరచడానికి చర్యలు తీసుకుంటున్నట్టు సీజేపీ ప్రతినిధులు అశుతోష్ రాంకా, సౌరవ్ దాస్ తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్‌తో కలిసి వారు మాట్లాడారు. నిరసనలకు సంబంధించిన అసలైన ఫొటోలు, వీడియోలను ట్యాంపర్-ఎవిడెంట్ సాక్ష్యంగా భద్రపరచడానికి, అలాగే న్యాయ సహాయ బృందాలు వాటిని ఉపయోగించుకోవడాన్ని సులభతరం చేయడానికి **మిగతా 2లో...**

# ఆరు పాయింట్ల ఫార్ములాపై ఆరా ..



**తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాలపై ఏఐసీసీ సమావేశం**

**హాజరైన సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

**రాష్ట్రంలో పార్టీ బలోపేతం, పార్టీ నిర్మాణం,**

**సంస్థాగత అంశాలపై సమాలోచనలు**

**తెలంగాణలో చేపడుతున్న కార్యక్రమాలపై అధిష్ఠానానికి వివరణ**

**పలు అంశాలపై నివేదిక అందజేసిన పీసీసీ అధ్యక్షుడు**

**న్యూఢిల్లీ : జూలై 27. (ప్రజావినికిడి):**
కాంగ్రెస్ అధిష్ఠానం నిర్దేశించిన ఆరుపాయింట్ల ఫార్ములాపై తెలంగాణకు చెందిన నాయకులతో ఏఐసీసీ చర్చించింది. ఈ మేరకు ఏఐసీసీ సంస్థాగత ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌లు సమావేశం అయ్యారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, పార్టీ-ప్రభుత్వం **మిగతా 2లో...**



# తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం

**ఆగస్ట్ 1 నుంచి రాష్ట్రంలో అమలు**

**డిసప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెల్లడి**

**అమరావతి,జూలై 27. (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుడ్ న్యూస్ చెప్పారు. ఈ ఏడాది ఆగస్టు 1 నుంచి తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఏపీ పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు జరగనున్నట్లు పవన్ పేర్కొన్నారు.

# ఏం చేసారో చేయండి.. మా పెద్దినీ కాపాడండి

యశోద వైద్యులను వేడుకున్న కేసీఆర్

-కుటుంబ సభ్యులకు భరోసా..

చికిత్సపై క్షుణ్ణంగా ఆరా

2లో.



# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు**

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం**

**అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటి సిఎం భట్టి**



**ఖమ్మం,జూలై 27. (ప్రజావినికిడి):** : తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు.**మిగతా 2లో...**

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

**పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం**

**ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు**

**లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ**

**కోర్టులంటే గౌరవం :క్షమాపణలు కోరిన రంగనాథ్**



**హైదరాబాద్,జూలై 27. (ప్రజావినికిడి):**
హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది **మిగతా 2లో...**

## సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

**కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు**



**న్యూఢిల్లీ,(ప్రజావినికిడి):**
గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా **మిగతా 2లో...**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ సవరణ బిల్లు

మొదటిపేజీ తరువాయి

ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి..

పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు.

కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

# ఏం చేస్తారో చేయండి.. మా పెద్దిని కాపాడండి

## యశోద వైద్యులను వేడుకున్న కేసీఆర్ -కుటుంబ సభ్యులకు భరోసా.. చికిత్సపై క్షుణ్ణంగా ఆరా

**హైదరాబాద్/నర్సంపేట,జూలై 27.(ప్రజావినికిడి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా, పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు (కేసీఆర్) సోమవారం ఆస్పత్రికి చేరుకుని ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యులను ఉద్దేశించి ఏం చేస్తారో చేయండి.మా పెద్దిని కాపాడండి అంటూ భావోద్వేగంగా విజ్ఞప్తి చేశారు.ఆస్పత్రిలో దాదాపు అరగంటపాటు వైద్యులతో సమావేశమైన కేసీఆర్. చికిత్స తీరుపై సవివరంగా ఆరా తీశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డికి అత్యాధునిక వైద్యం అందిస్తున్నామని, ఆరోగ్య పరిస్థితిపై స్పష్టమైన సమాచారం వెల్లడించేందుకు మరో 48 గంటలు అవసరమని వైద్యులు వివరించినట్లు తెలిసింది.ఐసీయూలో కొనసాగుతున్న వైద్య చికిత్సను పరిశీలించిన అనంతరం కేసీఆర్ కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. దేవుడున్నాడు.డాక్టర్లు ఉన్నారు. అన్నీ సవ్యంగానే జరుగుతాయి. ధైర్యంగా ఉండండి



అంటూ వారికి భరోసా కల్పించారు. చికిత్స ఖర్చు విషయంలో ఎలాంటి వెనుకంజ ఉండదని, పెద్ది సుదర్శన్‌రెడ్డి కోలుకునే వరకు పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.గుండెపోటుతో అస్వస్థతకు గురైన పెద్ది సుదర్శన్‌రెడ్డిని మెరుగైన చికిత్స కోసం యశోద ఆస్పత్రికి తరలించిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఆయన త్వరగా కోలుకోవాలని వరంగల్ జిల్లాతో పాటు పలు ప్రాంతాల్లో ప్రత్యేక పూజలు, యజ్ఞాలు నిర్వహిస్తున్నారు. మంత్రి సీతక్క సైతం ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



పార్టీలకు అతీతంగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

# మళ్లీ ఆందోళన చేపడతాం

మొదటిపేజీ తరువాయి

రూపొందించిన 'సాక్షి' అనే వెబ్‌సైట్, అప్లికేషన్‌ను కూడా సీజేపీ ప్రవేశపెట్టింది.విలేకరుల సమావేశంలో సౌరవ్ దాస్ మాట్లాడుతూడ 36 రోజుల ఆందోళనను ఉపసంహరించుకున్న తర్వాత నిరసనకారులు చర్యలను ఎదుర్కోవచ్చనే ఆందోళనల నేపథ్యంలో సీజేపీ.. కపిల్ సిబల్‌తో సంప్రదింపులు జరుపుతూనే ఉందని, ఆయన న్యాయ సలహా కోరిందని తెలిపారు. "మేము కపిల్ సిబల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, న్యాయ సలహా కూడా తీసుకున్నాం. 25న మేము నిరసనను విరమించుకున్నప్పుడు, భవిష్యత్తులో ఈ ఉద్యమం సద్దుమణిగిన తర్వాత ప్రభుత్వం నిరసనకారులను లక్ష్యంగా చేసుకోవడం ప్రారంభిస్తుందేమోనని మాకు అనుమానం కలిగింది. ఇది చాలా విశ్వసనీయమైన అనుమానం. ఎందుకంటే ఇతర ప్రధాన నిరసనలలో కూడా ఇదే తరహా వ్యూహాన్ని అనుసరించడం గమనించాం. అక్కడ వ్యక్తులను ప్రత్యేకంగా గుర్తించి, వారిపై తప్పుడు కేసులు బనాయించారు. మొదటి రోజు నుంచే విద్యార్థులందరికీ న్యాయ, వైద్య సహాయం అందించడంతో పాటు, దేశవ్యాప్తంగా వారికి మద్దతు అందేలా న్యాయవాదులతో సమన్వయం కూడా ఏర్పాటు చేశాం" అని ఆయన తెలిపారు.

నిరసనకారులు, సాక్షులు ప్రదర్శనల నుంచి ఫొటోలు, వీడియోలను సాక్ష్యంగా భద్రపరచుకోవడంలో సహాయపడే లక్ష్యంతో 'సాక్షి' అనే వెబ్‌సైట్‌ను సీజేపీ ప్రతినిధులు పరిచయం చేశారు. ఈ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులకు అసలైన నిరసన ఫుటేజీని అప్‌లోడ్ చేయడానికి అనుమతిస్తుందన్నారు. ట్యాంపర్-ఎవిడెంట్ రికార్డును సృష్టించడానికి ప్రతి ఫైల్‌కు క్రిప్టోగ్రాఫిక్ ఫింగర్‌ప్రింట్‌ను రూపొందిస్తుందని తెలిపారు. ఆ తర్వాత, హక్కుల ఉల్లంఘన ఆరోపణలను ఎదుర్కొంటున్న నిరసనకారులకు మద్దతు ఇవ్వడానికి, భద్రపరిచిన ఈ మెటీరియల్‌ను ధృవీకరించబడిన న్యాయ సహాయ మార్గాలతో పంచుకోవచ్చని అన్నారు. ఫోన్ స్వాధీనాలు, తొలగించబడిన చాట్‌లు, గడువు ముగిసిన లింక్‌లతో సాక్ష్యాలు మాయం కాకుండా నిరోధించడానికి, అలాగే న్యాయ బృందాలు అసలు ఫుటేజ్‌ను దాని మూలానికి సంబంధించిన స్పష్టమైన రికార్డుతో యాక్సెస్ చేయడానికి సహాయపడటానికి సాక్షిని సృష్టించామని అన్నారు.

విద్యార్థులు, ఇతర నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోకపోయినా, అరెస్టయిన వారిని విడుదల చేయకపోయినా తమ సంస్థ నిరసనను పున:ప్రారంభించవచ్చని అశుతోష్ రాంకా హెచ్చరించారు. కేంద్ర మంత్రులు జెపి నడ్డా, జితేంద్ర సింగ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ నిరసనకారులపై ఎలాంటి శిక్షా చర్యలు ఉండవని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోందని ఆరోపించారు. బీహార్, పశ్చిమ బెంగాల్‌లలో వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేశారని, మరికొందరిని ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో నిర్బంధిస్తున్నారని, వేధిస్తున్నారని ఆయన వివరించారు. "నిరసనకారులపై పోలీసు చర్యలు తీసుకోకూడదనే ఒప్పందాన్ని పూర్తిగా ఉల్లంఘించడాన్ని మేం గమనిస్తున్నాం. బీహార్, బెంగాల్‌లలో వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేశారు. ఢిల్లీ, ఇతర రాష్ట్రాలలో వందలాది మందిపై నిఘా, వేధింపులు జరుగుతున్నాయి. నిరసనకారులకు లాజిస్టిక్స్‌తో మద్దతు ఇస్తున్న వాలంటీర్లను ఢిల్లీలో నిర్బంధించినట్టు పలు నివేదికలు వెలువడుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. తమ డిమాండ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే సీజేపీ మళ్లీ నిరసన చేపట్టాల్సి వస్తుందని అన్నారు. "నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, విద్యార్థులను విడుదల చేయాలని, అలాగే మా ఒప్పందానికి అనుగుణంగా ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు, బీజేపీ మిత్రపక్ష రాష్ట్రాల పోలీసులు భవిష్యత్తులో ఎలాంటి ఎఫ్ఐఆర్‌లూ నమోదు చేయకుండా చూడాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అలా చేయడంలో విఫలమైతే, మేం మళ్లీ నిరసనకే పరిమితం కావాల్సి వస్తుంది" అని తెలిపారు. చట్టపరమైన కేసులకు సంబంధించిన లిఖితపూర్వక ఒప్పందాన్ని, కేంద్ర ప్రభుత్వంతో ఏకీభవించిన కాలపరిమితులను రేపటిలోగా మాతో పంచుకోవాలని కూడా మేము డిమాండ్ చేస్తున్నామని చెప్పారు.

# విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు. ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

మొదటిపేజీ తరువాయి

కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరపు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

# ఎల్‌నినోపై అవగాహన కల్పించండి

మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సోమవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి ఆయన వివిధ శాఖల పనితీరుపై సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. "ఎల్‌నినో వల్ల ఎదురయ్యే పరిణామాలను రైతులకు స్పష్టంగా వివరించాలి. ఏ ప్రాంతంలో ఏ పంటలు వేయాలో సూచిస్తూ, వారిని ప్రత్యామ్నాయ సాగు వైపు ప్రోత్సహించాలి. దీనికోసం ఒక క్యాంపెయిన్ మోడ్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. పంటల బీమా యాక్షన్ ప్లాన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు ప్రజల ఆలోచనలకు అనుగుణంగా మారాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు అందడంలో కొంత అంతరం కనిపిస్తోందని అన్నారు. ఇటీవల ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరుపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను ఆయన అధికారుల వద్ద ప్రస్తావించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దానికి తగ్గట్టుగా ఉద్యోగులు పనిచేయాలని హితవు పలికారు.రంపచోడవరం విద్యార్థిని శివాని ఆత్మహత్య ఘటనపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. చదువులో టాపర్‌గా ఉన్న విద్యార్థిని చనిపోవడం బాధాకరమని అన్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థుల మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు సైకో మెట్రిక్ టెస్టులు నిర్వహించాలన్న విద్యాశాఖ ఆదేశాలను వెంటనే అమలు చేయాలని సూచించారు. ఇందుకోసం నిపుణుల సేవలు తీసుకోవడంతో పాటు, ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం

మొదటిపేజీ తరువాయి

బీపీటీ బియ్యం కేజీ రూ.52, పచ్చి బియ్యం కేజీ రూ.50కి అందజేయడంతో సామాన్యులకు ఊరట లభించనుందని తెలిపారు. ఏపీ ప్రజలకు అండగా ఉండేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు డిప్యూటీ సీఎంవో కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. 'కూటమి ప్రభుత్వం సామాన్యుడికి అండగా నిలుస్తుందని చాటి చెప్పేలా ఏపీ పౌర సరఫరాల శాఖ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరల నుంచి సామాన్యులకు సాంత్వన చేకూర్చేలా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో తక్కువ ధరకే బియ్యం అమ్మకాలు చేపట్టడం హర్షణీయం. ఆగస్టు 1 నుంచి ఏపీలోని 130 రైతుబజార్లు, 500 రైస్ మిల్లర్ల ప్రత్యేక కౌంటర్లలో బియ్యం అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. బీపీటీ సూపర్ ÷న్ బియ్యం కేజీ రూ.52కు, గ్రేడ్-1 పచ్చి బియ్యం కేజీ రూ.50కి అందించనున్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. సామాన్యులపై ధరల భారం పడకుండా కూటమి ప్రభుత్వం తరఫున ఆయన ప్రత్యేకంగా చొరవ తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నా. బహిరంగ మార్కెట్ ధరలను సమీక్షించి, మిల్లర్లతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా ధరలను నిర్ణయించాం. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ పాలనాపరమైన నిర్ణయం సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని విశ్వసిస్తున్నా' అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# ఆరు పాయింట్ల ఫార్ములాపై ఆరా ..

మొదటిపేజీ తరువాయి

మధ్య సమన్వయం, ఎస్ఐఆర్ అమలు తీరు వంటి కీలక అంశాలపై దిల్లీలో సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలు, పార్టీ సంస్థాగత నిర్మాణం, పార్టీ కార్యక్రమాలు, పార్టీ బలోపేతం, పార్టీ-ప్రభుత్వం మధ్య సమన్వయం, ఎస్ఐఆర్ అమలు తీరు, క్షేత్రస్థాయి పార్టీ కార్యకలాపాలపై రాష్ట్ర నాయకత్వం అధిష్ఠానానికి వివరించింది. సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జాతీయ స్థాయి నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు పార్టీని బలోపేతం చేసేందుకు చేపడుతున్న చర్యలను కేసీ వేణుగోపాల్‌కు తెలిపారు. పార్టీ బాధ్యతల అప్పగింత, శిక్షణ కార్యక్రమాలు, సంస్థాగత క్రమశిక్షణ, సమావేశాల నిర్వహణ, అనుసంధాన కేంద్రాల పనితీరు సమీక్ష, కాంగ్రెస్ కనెక్ట్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ వినియోగం వంటి అంశాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమగ్ర నివేదికను అధిష్ఠానానికి సమర్పించారు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

మొదటిపేజీ తరువాయి

అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు.



# శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం

**ఉప్పల్,(ప్రజావినికిడి):**





మేడ్చెల్ జిల్లా బోడుప్పల్ శ్రీ గాయత్రి మాత ఆలయం కార్యక్రమంలో శ్యామల రావు, నంద కుమార్ జోషి ఆధ్వర్యంలో ప్రణవధామం.. శ్యామల రావు నంద కుమార్ జోషి మాట్లాడుతూ,ఆధ్యాత్మిక సేవా పీఠం (హైదరాబాద్)వారి ఆధ్వర్యంలో శ్రీ పరాభవనామ సంవత్సర ఆషాఢ శుద్ధ తొలి ఏకాదశి (దేవ శయన ఏకాదశి) మరియు అతిపవిత్ర చాతుర్మాస వ్రతారంభ శుభసమయాన్న పురస్కరించుకొని శనివారం శత సహస్ర శ్రీ విష్ణు సహస్రనామ విశ్వవ్యాప్త పారాయణ విరాట్ సమారోహం అత్యంత వైభవంగా ప్రారంభమైంది..ఉదయం 6:00 గంటలకు పారాయణ కొరకు ముందస్తుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న సభ్యులందరి గోత్రనామాలతో విశేష మహాసంకల్పం పూర్తి చేయబడింది.సాయంత్రం.. శ్రీ విష్ణు సహస్రనామ ఏక గళార్చన శ్రీ గాయత్రీ మాత ఆలయం, బోడుప్పల్ లో సాయంత్రం 5:30 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు నిర్వహించడం జరిగింది..సా.5:30 గంటలకు వేదమంత్రాల నడుమ విఘ్నేశ్వర పూజ, శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దీపారాధన మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి..

# కాలనీ సమగ్రాభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకం..

## బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 129-సూరారం డివిజన్ లక్ష్మి నగర్ రెసిడెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలిగా ఎన్నికైన నామిరెడ్డి అమృత,ప్రధాన కార్యదర్శి హరి శంకర్ రావులతో పాటు నూతన వెల్ఫేర్ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే గారు శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాలనీ అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని,లక్ష్మీ నగర్ తో పాటు నియోజకవర్గంలోని అనేక కాలనీలు, బస్తీలలో కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతులను అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా లక్ష్మీ నగర్ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొండకల్ల యాదిరెడ్డి, కొండకల్ల శ్రీనివాస్ రెడ్డి,కోల శ్రీకాంత్ ముదిరాజ్, వెల్ఫేర్ అసోసియేషన్ సలహాదారులు సురేష్,కె. రాఘవేందర్ రెడ్డి, ఇంద్రసేన, ప్రభులింగం,కె.వి. రమణ,ఏ. వెంకటేశ్వర్ రావు,సభ్యులు సాయి ప్రేమ్, వెంకటప్ప రెడ్డి, ప్రసాద్ రెడ్డి,ఎన్. యశ్వంత్ రెడ్డి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట ప్రభుత్వ పాఠశాలకు రక్షణ చర్యలు చెపటండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్..

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**



కుత్బుల్లాపూర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో జగద్గిరిగుట్ట మరియు గాజుల రామారావు డివిజన్ సమస్యలపైన అధికారులను కలిసి రోడ్డు అక్రమ పార్కింగ్ అదేవిదంగా ప్రభుత్వ పాఠశాల రక్షణ కొరకు చర్యలు చేపట్టాలని ఈ ఈ గోవర్ధన్ అలాగే బద్రి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత రెండు వారాల క్రితం జరిగిన ప్రజావాణిలో జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ కు జగద్గిరిగుట్టలో రోడ్డు ఆక్రమణలు ఫుట్పాత్ నిర్మాణం మరియు గాజులరామారం డివిజన్లోని రోడ్డు బాగు కొరకు వినతి పత్రం ఇస్తే ఇప్పటివరకు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేదని ఇప్పటికైనా స్పందించకపోతే ప్రజావాణి ఎందుకని అధికారులను ప్రశ్నించారు. అదేవిధంగా జగద్గిరిగుట్ట ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ చిన్నగా ఉండడం వల్ల రాత్రి సమయంలో సెలవు దినాల్లో ఆకతాయిలు వచ్చి పాఠశాల వాతావరణాన్ని చెడగొడుతున్నారని కావున ప్రహరీ గోడ ఎత్తును పెంచాలని కోరడం జరిగింది. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రానున్న రోజుల్లో అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఉద్యమం చేయాల్సి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, మండల కార్యదర్శి స్వామి,సహాయ కార్యదర్శులు హరినాథరావు రాములు యువజన సంఘం నాయకులు కీర్తి ప్రవీణ్ ఇమామ్ జంబులు పాల్గొన్నారు.

# పట్నం మహేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**



శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి తల్లి రుక్కమ్మ ఇటీవల పరమపదించడంతో, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి మహేందర్ రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా దివంగత రుక్కమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మహేందర్ రెడ్డి కి మరియు వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బహదూర్ పల్లి డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, మహాదేవపురం డివిజన్ అధ్యక్షులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, మర్రిరాజశేఖర్ రెడ్డి, పలుడివిజన్ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**నాంపల్లి,(ప్రజా వినికిడి):**
టీఎన్జీవోస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం. హుస్సైనీ (ముజీబ్)గౌరవ రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ సందర్భంగా గ్రేడ్ 2 సబ్ రిజిస్ట్రార్లకు పదోన్నతులు కల్పించాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సేవలను కొనసాగించాలని, అలాగే సాధారణ బదిలీలను వెంటనే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి, వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు.ఈ సమావేశంలో ఎం.ఎ.ముజీబ్, ఎం.ఎ.ముఖీమ్ తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ గేమ్స్ ఉచ్చులో యువత అప్పులు

## ఆందోళనలతో జీవితాలు అస్తవ్యస్తం -సామాజిక విశ్లేషకులు శ్రీనివాస్

**ఎల్బీనగర్,జులై 27,(ప్రజావినికిడి):**



సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో ఆన్లైన్ బెట్టింగ్కు అలవాటు.. కుటుంబాల్లో పెరుగుతున్న ఆర్థిక,మానసిక సమస్యలుఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ యువతను వేగంగా తమ వలలోకి లాగుతున్నాయి. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చనే ఆశతో యువకులు, విద్యార్థులు బెట్టింగ్ యాప్లకు బానిసలవుతున్నారు.మొదట చిన్న మొత్తాలతో ప్రారంభమైన ఆటలు,తర్వాత వేల నుంచి లక్షల రూపాయల వరకు నష్టాలకు దారి తీస్తున్నాయి.బెట్టింగ్లో డబ్బు కోల్పోయిన తర్వాత తిరిగి గెలవాలనే ఆశతో మరింత పెట్టుబడి పెట్టడం వల్ల అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.కొందరు కుటుంబ సభ్యులకు తెలియకుండా రుణాలు తీసుకోవడం, స్నేహితుల వద్ద అప్పులు చేయడం వంటి ఘటనలు పెరుగుతున్నాయిఈ పరిస్థితులు కుటుంబ కలహాలు, మానసిక ఒత్తిడి, చదువుపై నిర్లక్ష్యం, ఉద్యోగాలపై ప్రభావం చూపుతున్నాయి

మానసిక నిపుణుల అభిప్రాయం ప్రకారం,బెట్టింగ్ గేమ్స్ వ్యసనం కూడా ఇతర వ్యసనాల మాదిరిగానే ప్రమాదకరమని చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వినియోగంపై నిఘా ఉంచాలని, అనుమానాస్పద యాప్లపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

సామాజిక కార్యకర్తలు కూడా ఆన్లైన్ బెట్టింగ్పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సులభంగా డబ్బు వస్తుందనే ఆశ కంటే కష్టపడి సంపాదించిన సంపాదనే జీవితానికి భద్రతనిస్తుందని యువత గుర్తించాలని సామాజిక విశ్లేషకులు శ్రీనివాస్ ఈ సందర్భంగా సూచిస్తున్నారు.

# డంపింగ్ యార్డ్ కు రద్దు కోసం ప్రభుత్వం పై పోరాటమే అయితే కాంగ్రెస్ నాయకులకు జిల్లా పదవులు ఎలా వచ్చాయి

**రెండు రోజుల్లో శుభవార్త అంటిరి..**

**ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారా.. ఉద్యమాన్నినీరుగారుస్తున్నారా.**

**జాయింట్ కమిటీ కో-కన్వీనర్ బిచ్యా నాయక్ విమర్శలు**

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పోరాటం ప్రస్తుతం రెండు భాగాలుగా విడిపోయిందని, ఒకవైపు అన్ని రాజకీయ పార్టీల నాయకులు,ప్రజా సంఘాలు కలిసి జాయింట్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ముందుకు తీసుకెళు ్తుండగా, మరోవైపు కాంగ్రెస్ నాయకులు మాత్రం ఉద్యమం పేరుతో జిల్లా స్థాయి పార్టీ పదవులు పొందుతున్నారని సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పోరాట జాయింట్ కమిటీ కో-కన్వీనర్ బిచ్యా నాయక్ విమర్శించారు..

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పోరాట యాక్షన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వంపైనే నిజంగా ఉద్యమం చేస్తుంటే ఆ పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి.



**ఉద్యమం చేస్తున్న వరకే కాంగ్రెస్ పార్టీ జిల్లాపదవులు..**

ఉద్యమం చేస్తున్న వారికే జిల్లా స్థాయి పార్టీ పదవులు ఎలా వచ్చాయి? ఇది ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అంశం.ఉద్యమం పేరుతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారా? ఉద్యమాన్ని నీరుగారుస్తున్నారా అని ప్రశ్నించారు.డంపింగ్ యార్డ్ అంశంపై జిల్లా కలెక్టర్తో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ప్రతిపక్ష పార్టీల నాయకులను ఎందుకు ఆహ్వానించలేదని ఆయన ప్రశ్నించారు. సమావేశం అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ప్రత్యామ్నాయ స్థలం పరిశీలిస్తున్నారు.రెండు మూడు రోజుల్లో మంచి వార్త చెబుతాం అంటూ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేశారని పేర్కొన్నారు.

రెండు మూడు రోజుల్లో శుభవార్త అన్నారు.ఇప్పుడువారంరోజులుగడిచింది.ప్రత్యామ్నాయ ం స్థలం ఏమైంది. ప్రజలకు ఇచ్చిన హామీ ఏమైంది? ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా అని జాయింట్ కమిటీ కో-ఆర్డినేటర్ బిచ్యా నాయక్ నిలదీశారు.యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,

ప్రజలను,ముఖ్యంగాయువతను మోసం చేసే రాజకీయాలు ఇక చెల్లవు.ఈ ఉద్యమం ఒక్క గ్రామానికి సంబంధించినది కాదు,భావితరాల భవిష్యత్తుకు సంబంధించినది.చరిత్ర చెబుతోంది..

ఏ ఉద్యమమైనా యువత పాత్ర లేకుండా విజయవంతం కాలేదు.ఇప్పుడు సిద్ధాపూర్ ఉద్యమంలోనూ యువత గర్జించాల్సిన సమయం ఆసన్నమైంది.గ్రామ భవిష్యత్తు కోసం యువత ముందుకు వచ్చి పోరాటంలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు.

డంపింగ్ యార్డ్ సమస్యపై ప్రజలకు పూర్తి వాస్తవాలు తెలియజేయాలని,ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వాలని,ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే రాజకీయాలకు స్వస్తి చెప్పాలని జాయింట్ కమిటీ కో-కన్వీనర్ బిచ్యా నాయక్ డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో టీడబ్ల్యూజేఎఫ్ ధర్నా..

**జంతర్ మంతర్ వద్ద తెలంగాణ జర్నలిస్టుల నిరసన.. కేంద్రానికి వినతిపత్రాల సమర్పణ..**







**న్యూఢిల్లీ,(ప్రజావినికిడి): జూలై 27:**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద తెలంగాణకు చెందిన జర్నలిస్టులు భారీ ధర్నా నిర్వహించారు. ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన "ఛలో పార్లమెంట్" పిలుపు మేరకు ఈ కార్యక్రమంలో ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఉపాధ్యక్షుడు లియాఖత్, సభ్యురాలు మాన్విక మిశ్రా, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్,రాష్ట్ర నాయకులు కుంచం శ్రీనివాస్, కుడుతాడి బాపురావు, పొట్లపల్లి అశోక్ కుమార్ గౌడ్,కే. రమాదేవి, జగదీశ్వర్, పద్మనాభరావు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు సానేం శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శి నంబి పర్వతాలుతో పాటు తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో పాత్రికేయులు ఢిల్లీ చేరుకుని ఉద్యమంలో పాల్గొన్నారు.వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్డబ్ల్యూజే) నాయకులు,ఢిల్లీ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడు మారూఫ్ రజా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాత్రికేయుల సంక్షేమం,భద్రత, హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ జర్నలిస్టులు చేపట్టిన ఈ ఉద్యమం దేశవ్యాప్తంగా ఉన్న మీడియా వర్గాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.




ధర్నాలో పాల్గొన్న జర్నలిస్టులు రైల్వే రాయితీ పాస్‌ల పునరుద్ధరణ, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం అమలు, జర్నలిస్టుల రక్షణ చట్టం,నేషనల్ మీడియా కమిషన్ ఏర్పాటు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై సుప్రీంకోర్టు తీర్పు పునఃసమీక్ష వంటి ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన జర్నలిస్టులు కూడా ధర్నాకు సంఘీభావం ప్రకటించి మద్దతు తెలిపారు.

టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. దేశంలోని ప్రతి పాత్రికేయుడి హక్కులు, సంక్షేమం కోసం టీడబ్ల్యూజేఎఫ్ నిరంతరం ఉద్యమిస్తుందని తెలిపారు.

అనంతరం జర్నలిస్టుల డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు సమర్పించారు.

# దుండిగల్ సర్కిల్‌లో రోడ్డు విస్తరణ పనులపై

## మంత్రి శ్రీధర్ బాబు క్షేత్రస్థాయి పరిశీలన..

**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):** దుండిగల్ సర్కిల్ పరిధిలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో చేపడుతున్న రహదారి విస్తరణ పనులనుసోమవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా బౌరంపేటలోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి కోకోకోలా కంపెనీ వరకు ఫారెస్ట్ ల్యాండ్ పరిధిలో ఉన్న మియాపూర్ ప్రధాన రహదారిపై ఇరువైపులా కొనసాగుతున్న విస్తరణ పనులను మంత్రి స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోజురోజుకు పెరుగుతున్న వాహన రద్దీని దృష్టిలో ఉంచుకుని మున్ముందు భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఈ రహదారి విస్తరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే పనులు నిర్ణీత గడువులో పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రోడ్డు విస్తరణ పూర్తయిన తర్వాత దుండిగల్, బౌరంపేట, గండిమైసమ్మ, బాచుపల్లి, మియాపూర్ ప్రాంతాల మధ్య రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ట్రాఫిక్ రద్దీ



గణనీయంగా తగ్గడంతో పాటు ప్రజలకు వేగవంతమైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు. అభివృద్ధి పనుల అమలులో అటవీ శాఖ, రెవెన్యూ శాఖ, మున్సిపల్ అధికారులు అందరి పరస్పర సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు.అనంతరం మంత్రి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, పనుల పురోగతి, నాణ్యతా ప్రమాణాలు, భూ సంబంధిత అంశాలు మరియు ప్రజలకు కలిగే ఇబ్బందుల నివారణపై చర్చించారు. ప్రజలకు ఎటువంటిఅసౌకర్యం కలగకుండా ప్రత్యామ్నాయ ట్రాఫిక్ ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ ఎం.మను



చౌదరి,ఐఏఎస్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి.శ్రీజన, ఐఏఎస్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్, ఐఏఎస్, దుండిగల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్.వెంకట మణి కరణ్,అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి భూపతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి. శ్రీనివాస్ రెడ్డి, పీసరి మహేందర్ రెడ్డి,బొంగునూరి కిషోర్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ (ఎస్ డబ్ల్యూ ఎం) అన్వేష్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ పాపమ్మ,ఏసీపీ శ్రీనివాస్, అసిస్టెంట్ ఇంజనీర్ సురేందర్ నాయక్,అశోక్ కుమార్,సర్కిల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల బకాయిలపై బీజేవైఎం ఆందోళన

**కన్వీనర్ పుట్నాల సాయికుమార్ -విద్యార్థుల హక్కుల కోసం బీజేవైఎం సంతకాల సేకరణ**

**షాద్‌నగర్‌లో సంతకాల సేకరణ.. పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్**

**బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బుర్ర అభినయ్ గౌడ్..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రాష్ట్ర బీజేవైఎం పిలుపు మేరకు షాద్‌నగర్‌లో "ఫీజు బకాయిబీజేపీ లడాయి" కార్యక్రమం సోమవారం నిర్వహించారు. బీజేవైఎం షాద్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్ పుట్నాల సాయికుమార్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణంలోని బీఏఎం డిగ్రీ కళాశాల,విశ్వభారతి ఇంటర్ కళాశాలలో సుమారు 300 మంది విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు బుర్ర అభినయ్ గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్రంలోఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆరోపించారు. బకాయిల కారణంగా పలు కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయడంతో పాటు పరీక్షలు, ఉన్నత విద్య ప్రవేశాల్లో ఆటంకాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని,ప్రతి విద్యా సంవత్సరానికి నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం నిధులు విడుదల చేసే శాశ్వత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేవైఎం,బీజేపీ నాయకులు, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## వాజేడులో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గూనురీ.రమణ పర్యటన



**వాజేడు, (ప్రజావినికిడి):** తెలంగాణ భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ మండల ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గునూరి రమణ వాజేడు మండలంలో 24 గంటల పర్యటన నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎదురవుతున్న సమస్యలను గుర్తించి పరిష్కరించే దిశగా పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా వాజేడు మండలంలో 23,24,25,26,27,21పోలింగ్ బూతులను సందర్శించి ఆయా బూతులు బూత్ లెవెల్ అధికారులను బిఎల్వోలు కలిసి ఇప్పటివరకు జరిగిన ఎస్ఐఆర్, నమోదు పురోగతి నమోదైన శాతం ఎదురైన సమస్యలు వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నా అనంతరం వాజేడు తాసిల్దార్ శ్రీనివాస్ ని తాసిల్దార్ కార్యాలయంలో కలిసి వాజేడు మండలంలోని ఎస్ఐఆర్ కార్యక్రమానికి సంబంధించిన సమగ్ర నివేదిక పరిశీలించి నమోదు ప్రక్రియ పురోగతిపై చర్చించారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కందుల రాంకిశోర్ వాజేడు మండలం బిజెపి మండల అధ్యక్షులు పెద్దిజగపతి బిజెపి ఏడుజర్లపల్లి గ్రామ సర్పంచ్ అట్టం మమత,బిజెపి నాయకులు బడే షణ్ముఖరావు, చింత నీరయ్య, బట్ట హరి, కంపెళ్ళ ప్రభాకర్, నిఖిల్,కుప్ప మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# జానంపేట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో యాగం

## నిర్వహణ చేసిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** దేశవ్యాప్తంగా సకాలంలో వర్షాలు కురిసి,ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండి పాడి పంటలు సమృద్ధిగా పండాలి అని రైతుల ఇంట సిరి సంపదలు కురవాలని ఆకాంక్షిస్తూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్,జానంపేట పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామిదేవాలయంలో వేదమంత్రోత్సవాలతో వరుణ యాగం నిర్వహించారు.

**వరుణ యాగం ఉద్దేశాన్ని వివరించిన మాజీ ఎమ్మెల్యే..**

సకాలంలో వర్షాలు కురవడం, చెరువులు, జలాశయాలు నిండడం, రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడం,ప్రజలకు తాగునీటి సమస్యలు తొలగి సుఖసంతోషాలతో జీవించేలా ప్రకృతి అనుకూలంగా ఉండాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ ఈ యాగాన్ని నిర్వహించినట్లు తెలియజేశారు. ప్రకృతి ప్రకోపం కారణంగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు, ప్రజలు తాగునీరు,సాగునీటి ఇబ్బందులుఎదుర్కొంటున్నారని బక్కని నర్సింహులు తెలిపారు.ఈ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కలగాలని,సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి జలాశయాలు, చెరువులు,కుంటలు నిండాలని ఆకాంక్షిస్తూ వరుణ యాగాన్ని నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ యాగంలో 16 వార్డు కౌన్సిలర్ ఒగ్గు విజయలక్ష్మి కిషోర్,ప్రముఖ వ్యాపారవేత్తలు సాయిశ్వర్ రెడ్డి, పలబట్ల బాలరాజ్,సీనియర్ నాయకులు కుమార్ గౌడ్,రాంభూపాల్,పత్రిక విలేఖరి మల్చలం రమేష్, యాదయ్య,తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజ కార్యక్రమాలు హోమాలు దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగినది.

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ప్రసాద్ బాబు రాజు మృతి పార్టీకి తీరని లోటు

**భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**వాజేడు,జులై 27, (ప్రజావినికిడి):**వాజేడు మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ బాబు రాజు (ప్రసాద్ బాబు) ఆకస్మిక మరణం పట్ల స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాట్లాడుతూ, ప్రసాద్ బాబు రాజు మరణం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా వాజేడు మండల కాంగ్రెస్ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం,ప్రజా సేవ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ప్రసాద్ బాబు రాజు ప్రజలతో ఎంతో ఆప్యాయంగా మెలుగుతూ, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ఆయన సేవలను స్మరిస్తూ నివాళులర్పించిన ఎమ్మెల్యే,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక ప్రజలు పాల్గొని ప్రసాద్ బాబు రాజుకి ఘనంగా నివాళులర్పించారు.

## షాద్‌నగర్ ఆర్ అండ్ బి డీఈఈగా స్వప్నలత బాధ్యతలు

**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఈఈ**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఆర్‌అండ్‌బి (రోడ్లు,భవనాల) శాఖ డీఈఈగా ఇటీవల బదిలీపై వచ్చిన ఏ.స్వప్నలత సోమవారం షాద్‌నగర్ క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఇటీవల బదిలీపై షాద్‌నగర్‌కు వచ్చిన డీఈఈ ఏ.స్వప్నలత గతంలో హైదరాబాద్,సంగారెడ్డి, వికారాబాద్ ప్రాంతాల్లో ఆర్‌అండ్‌బీ శాఖలో వివిధ హోదాల్లో సేవలు అందించారు. షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలో రహదారులు, వంతెనలు,ఇతర ఆర్‌అండ్‌బీ అభివృద్ధి పనులను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతన డీఈఈ స్వప్నలతకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విధుల పట్ల నిబద్ధతతో, ప్రజలకు సౌకర్యవంతమైన రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు.

# షాద్ నగర్ పట్టణంలో ప్రారంభమైన

# రోడ్డు విస్తరణ పనులు..

**పరిగి రోడ్డు సబ్ స్టేషన్ నుంచి ముఖ్య కుడలి వరకు రోడ్డుకు ఇరువైపులా (50)అడుగుల మేర విస్తరణ..**

**అక్రమణాల తొలగింపును పర్యవేక్షిస్తున్న షాద్‌నగర్ ఆర్డీఓ,ఏసీపీ,మున్సిపల్ కమిషనర్,ఎమ్మార్వో..**









**షాద్‌నగర్,(ప్రజా వినికిడి):** పట్టణ చౌరస్తా విస్తరణకు ఎట్టకేలకు అధికారులు శ్రీకారం చుట్టారు.వాహనదారుల నిరీక్షణ నెరవేరుతున్న వేళ విస్తరణ పనులు సోమవారం ఆర్డీవో సరిత,ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, మండల తహసిల్దార్ నాగయ్య,సిఐ సీతారాం ఆధ్వర్యంలో అధికారులు, పోలీసులు కలిసి విస్తరణ పనులను చేపట్టారు. మున్సిపల్,పోలీసు,రెవెన్యూ, విద్యుత్తు, ఆర్ అండ్ బి తదితర శాఖలకు చెందిన అధికారులు ఈ కూల్చివేతల కార్యక్రమంలో పాల్గొంటున్నారు.స్థానిక పరిగి రోడ్డులోని ఎలక్ట్రిసిటీ ఆఫీస్ నుంచి విస్తరణ పనులను ప్రారంభించారు.జేసీబీల సహాయంతో రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించే ప్రక్రియను అధికారులు చేపట్టారు. పట్టణంలోని నలువైపులా ఉన్న ఆక్రమణలను దశలవారీగా తొలగిస్తూ.. చివరగా ప్రధాన పట్టణ కూడలిలోని ఆక్రమణలను కూడా తొలగించి చౌరస్తాను విస్తరించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. విస్తరణ పనులకు శ్రీకారం చుట్టడంతో పలువురు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరిస్తూ తమ దుకాణాల ముందు ఉన్నఆక్రమణలను తొలగించుకుంటున్నారు.మరోవైపు చౌరస్తా విస్తరణ పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ కల ఇప్పుడు నెరవేరుతోందని,చౌరస్తా విస్తరణ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

### షాద్‌నగర్ పట్టణ కూడలిని విస్తరించాలనే లక్ష్యం నేటిది కాదు

షాద్‌నగర్ జాతీయ రహదారి బైపాస్ ఏర్పాటు చేసినప్పటి నుంచే పట్టణ కూడలి విస్తరణపై ప్రతిపాదనలు ఉన్నాయి.ఇటీవల కాలంలో పట్టణ కూడలిలో చోటుచేసుకున్న వరుస రోడ్డు ప్రమాదాలు,ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో వాహనదారుల నుంచి చౌరస్తా విస్తరణకు డిమాండ్లు పెరిగాయి.

తాజాగా సోమవారం విస్తరణ పనులు ప్రారంభం కావడంతో ఈసారి చౌరస్తా విస్తరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందనే నమ్మకం వాహనదారులు,పట్టణ ప్రజలలో వ్యక్తమవుతోంది.గత అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పట్టణ ముఖ్య కూడలి విస్తరణ పూర్తయితే షాద్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్లపై పొంగిపొర్లుతున్న మురుగునీరు

## బిజెపి నాయకులు ధ్వజం

**శంషాబాద్, (ప్రజావినికిడి):** శంషాబాద్ జిహెచ్ఎంసి పరిధిలో రోడ్లపై ఏరులై పారుతున్న మురుగునీరు సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని బిజెపి నాయకులు ఆరోపిస్తున్నారు. ఈ సందర్భంగా బిజెవైయం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు బాత్కు శ్రీనివాస్ మాట్లాడుతూ, శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ నుండి రాళ్లగూడ వరకు గత కొన్ని నెలలుగా మురిగునీరు ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు రెండువైపులా మురిగినీరు నిలిచిపోవడంతో దుర్వాసన దోమలు పెరిగిపోయి పాఠశాలకు వెళ్లే పిల్లలు, వృద్దులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారుతుందన్నారు. మురుగునీరు పారుతుండడంతో బిజెపి కార్యకర్తలు ఆందోళనకు దిగారు. మురిగునీటిలో నడుచుకుంటూ వెళ్లి పరిస్థితి పరిశీలించారు. ఇది ప్రజా ఆరోగ్యానికి పెద్ద ముప్పు అని



ఆగ్రహం వ్యక్తం చేశారు. మురుగునీటికి వెంటనే శాశ్వత పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏం. విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ జనరల్ సెక్రెటరీ, వంశీ యాదవ్, మున్సిపల్ బీజేవైఎం అధ్యక్షుడు, మహిపాల్ రెడ్డి,కె.జగజీవన్ రెడ్డి, జనార్ధన్,గోరక్ కుమార్,వినయ్ గౌడ్,కొత్త రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్థానికుల ఆవేదన

రోజు ఈ మురికి నీటి గుండానే వెల్తుంటే దుర్వాసనతో ఇంట్లో కూడా ఉండలేకపోతున్నాం అధికారులకు





ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేదు అని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# శంషాబాద్ మండల సమీక్ష సమావేశం..

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో పాటు పాల్గొన్న వివిధ శాఖల అధికారులు..



**శంషాబాద్,(ప్రజావినికిడి):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలోని మండల కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు అభివృద్ధి పనులపై ప్రత్యేక ప్రగతి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ



వివిధ శాఖల అధికారులతో మండల వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పనపై సమీక్ష నిర్వహించారు.గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి,ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆయనసూచించారు.క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు,మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సర్ కు ఆగస్టు 3తో గడువు ముగింపు..

## ఎన్యూమరేషన్ ఫారం సమర్పించండి.. మీ ఓటు హక్కును పరిరక్షించుకోండి.

### కలెక్టర్ సి. నారాయణ రెడ్డి..

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు. ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో, ప్రజల అభిప్రాయాన్ని వ్యక్తీకరించడంలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి అమూల్యమైన హక్కును పరిరక్షించుకోవాలంటే ప్రతి అర్హ పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు సక్రమంగా నమోదై ఉండేలా చూసుకోవడం అత్యంత అవసరం.

ఈ నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ
(స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ సర్)
కార్యక్రమం తుది దశకు చేరుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఓటరు తమ ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీూఈ)కు ఆగస్టు 3వ తేదీలోగా తప్పనిసరిగా సమర్పించాలి. ఇది కేవలం పరిపాలనా ప్రక్రియ మాత్రమే కాకుండా ప్రతి ఓటరు నిర్వర్తించాల్సిన పౌర బాధ్యత కూడా.

ఎందుకు సర్?
ఎన్నికల సంఘం ప్రతి ఎన్నిక నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఓటరు జాబితాను ఎప్పటికప్పుడు నవీకరిస్తుంది. చిరునామా మార్పులు, కుటుంబ వివరాలు,కొత్తగా అర్హత పొందిన ఓటర్లు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను సక్రమంగా నమోదు చేయడం ద్వారా ఖచ్చితమైన ఓటరు జాబితా సిద్ధమవుతుంది. ఈ లక్ష్యంతోనే ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారుఎన్యూమరేషన్ ఫారం ఎందుకు సమర్పించాలి?
ఎన్యూమరేషన్ ఫారం ద్వారా ఓటరి వివరాలను ధృవీకరించి, ఓటరు జాబితాలో సరైన సమాచారం నమోదయ్యేలా చూస్తారు.ఈ ప్రక్రియలో ప్రజల సహకారం అత్యంత కీలకం. ఇంటింటికీ వెళ్లి బూత్ లెవల్ అధికారులు ఫారాలను అందజేస్తున్నారు. ప్రతి ఓటరు



వాటిని పూర్తిగా నింపి వెంటనే బీఎల్వోకు తిరిగి అందజేయాలి.

ఆగస్టు 3 తర్వాత ఏమవుతుంది?
ఆగస్టు 3తో ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ గడువు ముగియనుంది. గడువులోగా ఫారం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలనకు గురవుతాయి.
ఆ పరిశీలన అనంతరం వారి పేరు ఓటరు జాబితాలో కొనసాగకపోతే, వారు ఓటు హక్కు కోల్పోయే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. అందువల్ల ప్రతి అర్హ ఓటరు గడువులోగా తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలి.

జిల్లాలో పురోగతి ఇంకా పెరగాల్సి ఉంది
రంగారెడ్డి జిల్లాలో ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతున్నప్పటికీ ఇంకా గణనీయ సంఖ్యలో ఫారాలు సమర్పించాల్సి ఉంది. ఇప్పటివరకు నమోదైన పురోగతి ఈ విధంగా ఉంది.

- ఇబ్రహీంపట్నం -68.87%
- ఎల్.బి. నగర్- 50.75%
- మహేశ్వరం- 53.70%
- రాజేంద్రనగర్- 55.40%
- శేరిలింగంపల్లి- 53.94%
- చేవెళ్ల- 77.44%
- కల్వకుర్తి- 85.66%
- షాద్‌నగర్- 83.12%
- జిల్లా మొత్తం పురోగతి 60.79 శాతం మాత్రమే.అంటే ఇంకా వేలాది మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించాల్సి ఉంది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో స్పందన మరింత పెరగాల్సిన అవసరం ఉంది.

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పిలుపు
జిల్లా కలెక్టర్ & జిల్లా ఎన్నికల అధికారి సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి అర్హ ఓటరు ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. గడువులోగా ఫారం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పరిశీలనకు గురవుతాయని, అవసరమైన ప్రక్రియ అనంతరం ఓటరు జాబితాలో పేరు కొనసాగకపోతే ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు.చివరి రోజు వరకు వేచి ఉండకుండా వెంటనే బీఎల్వోను సంప్రదించి ఎన్యూమరేషన్ పూర్తి చేసుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి
ప్రతి కుటుంబం తమ ఇంటిలోని అర్హులందరూ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారో లేదో నిర్ధారించుకోవాలి బంధువులు, స్నేహితులు, పొరుగువారికి కూడా ఈ విషయాన్ని తెలియజేసి గడువులోగా ఫారాలు సమర్పించేలా చైతన్యం కల్పించాలి. ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర, పారదర్శక ఓటరు జాబితా రూపొందుతుంది.

గుర్తుంచుకోండి..
ఎన్యూమరేషన్ ఫారం సమర్పణకు చివరి తేదీ- ఆగస్టు 3
ఫారాన్ని పూర్తిగా నింపి సంబంధిత బీఎల్వోకు తప్పనిసరిగా అందజేయాలి.
గడువులోగా ఫారం సమర్పించని వారి వివరాలు ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పరిశీలించబడతాయి.
మీ ఓటు హక్కును కాపాడుకోవాలంటే వెంటనే ఎన్యూమరేషన్ ఫారం సమర్పించండి.
మీ ఓటు..మీ హక్కు..మీ బాధ్యత.ఆగస్టు 3లోగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించి ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కండి.

# ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు చేసిన చంద్రశేఖర్ రెడ్డి



**చైతన్యపురి, జులై,27 (ప్రజా వినికిడి):**మన ప్రియతమ నాయకులు,ఎల్ బి నగర్ అభివృద్ధి ప్రదాత సుధీరన్న జన్మదిన సందర్భంగా చైతన్యపురి డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తెల్లవారుజామున జిఎచ్ఎంసి మహిళా కార్మికులకు చీరల పంపిణి చేసి దిల్ సుఖ్ నగర్ సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు చేసి, గణేష్ పురి కాలనీలో పులి కిరణ్,రాంబాబు యూత్ సమక్షంలో కేక్ కట్ చేసి,దిల్ సుఖ్ నగర్ కమ్యూనిటీ హాల్ లో టైలరింగ్, బ్యూటిషన్ ఉచిత కోర్స్ సెంటర్ లో మహిళా సోదరీమనుల, యువ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్నాక్స్ పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకురాలు శోభరాణి,అర్చన, శివ బిందు, నాయకులు రామకృష్ణ,సాయి ప్రశాంత్,జలంధర్,సాయి,పులి కిరణ్, నరేష్,శ్రీధర్, గణేష్,అఖిల్,నాగరాజు,హరీష్‌రాంబాబు,రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్,జులై 27, (ప్రజావినికిడి):**
ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించి వారికి చీరలను, బియ్యం అందజేశారు.అలాగే ఎస్.ఎఫ్. ఐ.సిబ్బందికి బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా



ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంతుల రాజారెడ్డి,చేర్కు ప్రశాంత్ గౌడ్, తూర్పటి చిరంజీవి,సతీష్ యాదవ్,పల్లె సీతారాములు, కోలన్ చంద్రశేఖర్ అజాద్,శిల్పా రెడ్డి,అనంతుల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నరేందర్ గౌడ్,చిత్రాల జగదీష్,రమేష్ రాజు,శంకర్, రాహుల్,భాస్కర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్,వెంకటరమణ,నరేష్‌తో పాటు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పోచంపల్లి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

# జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ..






**నాగోల్,(ప్రజావినికిడి):**
మనసున్న నేత ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నాగోల్ డివిజన్ యువ నాయకులు పోచంపల్లి రాజేందర్ రెడ్డి (పీ.ఎం.ఆర్. రాజు) ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.సమాజ సేవే లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సత్కరించి వారికి చీరలను, బియ్యం అందజేశారు. అలాగే ఎస్.ఎఫ్. ఐ.సిబ్బందికి బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ప్రజా సేవలో ఎల్లప్పుడూ ముందుండే ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అనంతుల రాజారెడ్డి,చేర్కు ప్రశాంత్ గౌడ్, తూర్పటి చిరంజీవి,సతీష్ యాదవ్,పల్లె సీతారాములు, కోలన్ చంద్రశేఖర్ అజాద్,శిల్పా రెడ్డి,అనంతుల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నరేందర్ గౌడ్,చిత్రాల జగదీష్,రమేష్ రాజు,శంకర్, రాహుల్,భాస్కర్ రెడ్డి,ప్రదీప్ గౌడ్,వెంకటరమణ,నరేష్‌తో పాటు అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెడీ టూ సర్వ్ వృద్ధాశ్రమం లో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## వయోవృద్ధులకు పండ్లు, నిత్యావసరాల పంపిణీ

**ఎల్బీనగర్,జులై 27, (ప్రజావినికిడి):**
ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ నాయకుడు శివ ప్రకాష్ ఆధ్వర్యంలో వనస్థలిపురంలోని రెడీ టూ సర్వ్ ఫ్రీ ఓల్డ్ ఏజ్ హోమ్‌లో నిరుపేద వృద్ధులకు పండ్లు, నిత్యావసర కిరాణా సరుకులు, దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు శివ ప్రకాష్.. ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం,అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా నాయకుడు, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆయురారోగ్యాలతో,పరిపూర్ణ ఐశ్వర్యంతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.వృద్ధాశ్రమ నిర్వాహకులు, సభ్యులు 'రెడీ టు సర్వ్' ఫౌండేషన్ ఫౌండర్ పెద్ది శంకర్.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవ కార్యక్రమాలు నిర్వహించిన శివ ప్రకాష్ కు,వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు, ఆశీస్సులు తెలిపారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని
# నార్కెట్ పల్లిలో మహాధర్నా



**నార్కెట్ పల్లి, (ప్రజావినికిడి):** విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాక్ట్ రద్దు చేయాలని వేల మంది విద్యార్థులతో నార్కెట్ పల్లిలో మహా ధర్నాను నిర్వహించారు. విద్యార్థి నాయకులకు పోలీసులకు తోపులాట ఏకధాటిగా విద్యార్థులపై దాడి చేసిన పోలీసులు బస్సుల పైకెక్కి నినాదాలు చేసిన విద్యార్థి నాయకులు తదినంతరం శాంతియుతంగా ధర్నా ముగించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, ఆధ్వర్యంలో జరిగిన ధర్నా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్,బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, టిఆర్ఎస్ నాయకులు అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

నార్కెట్ పల్లిలో మహాధర్నా రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు రావలసిన 10 వేలకోట్ల స్కాలర్షిప్ ఫీజు బకాయిలు ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తుంది ఈ ప్రభుత్వం, విద్యార్థులకు వ్యతిరేకంగా తెచ్చిన జీవో నెంబర్ 9ను ఆర్ఆర్ యాత్రను రద్దు చేయాలన్నారు. విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి,పూర్తి ఫీజులను ప్రభుత్వమే భరించాలి విద్యాశాఖ మంత్రిని నియమించి వెంటనే విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి. వేలాది కోట్ల రూపాయలు ఖర్చు చేసి గాంధీ విగ్రహాలు పెట్టడానికమూసి సుందరీకరణ ఫోర్త్ సిటీకి లక్షల కోట్లు ఉంటాయి గాని విద్యార్థులకు ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర డబ్బులు ఉండయా, ప్రభుత్వం స్కాలర్షిప్లు ఇవ్వక విద్యార్థులు అయోమయానికి గురవుతున్నారు. కాలేజ్ యజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను వేధిస్తున్న ఈ ప్రభుత్వానికి ఏమాత్రం చెలనం లేదు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించింది అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి సతీష్ బిజెపి కార్యవర్గ సభ్యులు పల్లపు దుర్గయ్య, పాలకూరి రమేష్,డెక్కంటి గణేష్ చిలువేరు సిలువేరు నాగరాజు,పి. సర్వయ్య గౌడ్,కారంపూడి సాయి,తేజ, మహేష్,బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, జినుకల కృష్ణ,బిఆర్ఎస్ నాయకులు సురేష్,మనీష్, అనిత, లింగస్వామి, వినయ్,వెంకట్, భాస్కర్, రమాదేవి,ఉషశ్రీ, ఉదయ్ శ్రీ, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో
# ప్రజావాణికి 136 ఫిర్యాదులు..





**రంగారెడ్డి,(ప్రజావినికిడి):** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (136) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ-54, ఇతర శాఖలు-82 , మొత్తం 136 దరఖస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు చంద్రారెడ్డి, కిరణ్మయి జిల్లా రెవెన్యూ అధికారి శారద,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు,సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 డివిజన్
# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం..

**డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలపై చర్చ..**

**ప్రజల మౌలిక సదుపాయాల రూపకల్పనే లక్ష్యంగా కృషి చేస్తాం.. బిఆర్ఎస్**

**ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఫెయిల్..**

**సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేస్తాం.. బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివారెడ్డి..**




**కుత్బుల్లాపూర్,(ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అలాగే ఎమ్మెల్యే కె.పి వివేకానంద గౌడ్ సూచనల మేరకు నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 276 డివిజన్ ప్రగతి నగర్ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భాగంగా 276 డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ బలోపేతం పై ప్రతి కార్యకర్త తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. అలాగే డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న వాటర్ రోడ్లు డ్రైనేజీలు స్ట్రీట్ లైట్లు సమస్యలపై ఏ విధంగా కార్యాచరణ రూపొందించి అధికారులతో చర్చించాలి.. ప్రజల అవసరాలు అనుగుణంగా సత్వరమే సమస్యలకు పరిష్కారం అయ్యేలా చొరవ తీసుకోవాలని ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడపాలని అన్నారు. అదేవిధంగా అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డుపెట్టుకొని వారు చేస్తున్న అక్రమాలను ఎలా ఎదుర్కోవాలి అనే వాటిపై చర్చించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అంటే పేధోళ్ళ పార్టీ కాదు.. పెద్దోళ్ల పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని.. ఎక్కడ గొంగడి అక్కడే అన్న చందంగా నియోజకవర్గంలో సమస్యలు పేరుకుపోయా యని అన్నారు. నాయకుల చేతగానితనం అధికారుల అలసత్వం రెండు మమేకమై అభివృద్ధినీ కాల రాస్తున్నారని ధ్వజమెత్తారు.

గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇంటింటికి నల్ల, నీటి ఎద్దడి లేకుండా డ్రైనేజీ స్ట్రీట్ లైట్లు రోడ్లు సమస్యలను, ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరిస్తూ ప్రతి కాలనీలో మెరుగైన మౌలిక వసతులు కల్పించామని నిరంతరం ప్రజలతో మమేకమై కాలనీలు నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా కృషి చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా 24 గంటలు విద్యుత్ సరఫరా, వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు ఎక్కడ జాప్యం లేకుండా సకాలంలో పంపిణీ చేశామని.. నిరంతరం ప్రజలకు సేవకులుగా నిలుస్తూ ప్రజల మన్నన పొందిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని ప్రశంసించారు. ప్రతి కార్యకర్తకు ఏ సమస్య వచ్చిన పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని.. ఈ సమావేశంలో కార్యకర్తలకు మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఇకనుండి ప్రజలు డివిజన్ లలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ముక్తకంఠంతో ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త చెప్పడం జరిగినది. ఈ సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రస్తుత జెఎసి చైర్మన్ యాదగిరి గౌడ్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్,

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అజయ్ చౌదరి, స్టాలిన్ రెడ్డి జాతీయ కేసీఆర్ వీరాభిమాన సంగం అధ్యక్షులు ఉద్యమ నాయకులు జలగం చంద్రయ్య నిరుడు యాదగిరి గోవింద్ ముత్యాలు జహంగీర్ బాయ్ ఆంజనేయులు కురుమూర్తి స్వామి వేముల శ్రీనివాస్ బలరాం దివాకర్ రెడ్డి రవీంద్రారెడ్డి సంగం నర్సింగ్ యాదవ్ రాజు నరేందర్ ఎండి సగీర్ భాయ్ అక్బర్ భాయ్ మహేష్ రెడ్డి సత్య రమాకాంత్ రెడ్డి మల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి( శ్రీ నిలయం ) మెహబూబ్ శ్రీనివాస్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ మహిళలు శ్రీమతి లలిత రెడ్డి కృష్ణ మంజరి అంజలి దేవి భారతి పద్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తకు ఆర్గనైజింగ్ సెక్రెటరీ సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## చెర్వుగట్టు అగ్నిప్రమాద బాధితులకు
# ఎమ్మెల్యే వేముల తక్షణ సాయం



**నల్గొండ జూలై 27. (ప్రజావినికిడి):** నార్కట్పల్లి మండలం చెర్వుగట్టులో జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమైన దుకాణాలును ప్రభుత్వ విప్. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సందర్శించి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి నష్ట వివరాలు తెలుసుకున్నారు. 20కు పైగా దుకాణాలు పూర్తిగా దగ్ధం కావడంతో ఒక్కో భాధీతుడికి. 20000 చొప్పున తక్షణ ఆర్థిక సాయం అందించారు ప్రభుత్వ పరిహారశీ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు ఆలయ పరిసరాల్లో అగ్ని మాపక భద్రతను బలోపేతం చేయడశీతో పాటు విధ్యత్ వ్యవస్థ మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు. అధికారులు. కాంగ్రెస్ నాయకులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ సెల్ఫీ వీడియో ఆత్మహత్య కేసు నిందితులు అరెస్ట్

**తాడేపల్లిగూడెం, (ప్రజావినికిడి):** జర్నలిస్ట్ సెల్ఫీ వీడియో ఆత్మహత్య కేసు నిందితులు ఎట్టకేలకు అరెస్ట్ అయ్యారు. తాడేపల్లిగూడెం డిఎస్పి రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ తాడేపల్లిగూడెంకి చెందిన వీడియో జర్నలిస్ట్ ఉర్ల బాలకృష్ణ వర్ధన్ మృతికి సంబంధించి సెల్ఫీ వీడియో ఆధారంగా ప్రధాన నిందుతులు ఇద్దరని అరెస్ట్ చేశామన్నారు. జీతం ఇవ్వక, కుల దూషణ, సోషల్ మీడియాలో వేధింపులు నేపథ్యంలో మృతి చెందినట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు. సోషల్ మీడియాలో దూషించుకోవడం వలన మనస్థాపం చెంది వర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తన మృతికి కారణం రంగా సురేష్, శివ అని సెల్ఫీ వీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడు తండ్రి లక్ష్మీనారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసామని కులం పేరుతో దూషించడంతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి నిందుతులను కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. టౌన్ సిఐ ఆది ప్రసాద్ ఎస్ఐ బాదం శీను ఈ సమావేశంలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ ముసుగులో గుండాయిజం.?

**దాము మహేందర్ యాదవ్ గుండాలతో రిపోర్టర్‌పై దాడి**

**ఒకేరోజు కావాలని 4సార్లు దాడి చేసిన మహేందర్ యాదవ్ ఆయన గుండాలు**

**సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు తర్వాత కూడా ఫిర్యాదు చేస్తావా అంటూ దాడి చేసిన వైనం**

**వీళ్లకు పోలీసులంటే లెక్కలేదు.. చట్టాలంటే భయం లేదు.**

**కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ అండతో గుండాయిజం..**

**మరణాయుధాలు తో దాడి, హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జర్నలిస్టు సంఘాల డిమాండ్..**

**జర్నలిస్టుల భద్రతకు ముప్పు తలపెడుతున్న వారిపై కఠిన చర్యలేవి.?**

**దాడిని తీవ్రంగా ఖండించిన తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంచిన్ని వెంకటేశ్వరరావు**





దాడికి గురైన జర్నలిస్ట్


దాడి చేసిన వ్యక్తి

**హైదరాబాద్,(ప్రజావినికిడి):** హైదరాబాద్‌లో నాగ ఫణీంద్ర జర్నలిస్టుపై ఒకే రోజు కావాలని నాలుగు సార్లు దాడి చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి (అఫీషియల్ స్పోక్స్‌పర్సన్) దాము మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కొందరు వ్యక్తులు (దాదాపు 20 మంది వరకు) జర్నలిస్టు దామెర నాగ ఫణీంద్రపై దాడి చేయడం తీవ్ర సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ ఘటనను జర్నలిస్టు సంఘాలు తీవ్రంగా ఖండిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఎలాంటిసంబంధం లేని అంశంలో రౌడీ మూకలను పురికొల్పి జర్నలిస్టుపై దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్ అనుచరలం అంటూ అధికార పార్టీ పేరును అడ్డం పెట్టుకుని ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజాలను వెలికితీసే పాత్రికేయులపై కావాలని మరునాయధాలతో భౌతిక దాడులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని జర్నలిస్టు సంఘాలు పేర్కొంటున్నాయి.

ఈ ఘటనపై సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సాధారణ కేసులతో సరిపెట్టకుండా హత్యాయత్నం (అటెంప్ట్ టు మర్డర్) కేసు నమోదు చేసి సమగ్ర విచారణ చేపట్టాలని జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తర్వాత కూడా మాపై ఫిర్యాదు చేస్తావా అంటూ మరల దాడికి పాల్పడడం చూస్తుంటే పోలీసులన్నా, పోలీసుల చట్టాలన్న వీరికి ఏమాత్రం లెక్కలేకుండా పోయిందని, పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన తర్వాత కూడా దాడి చేయడం అంటే ఇక వాళ్ల రౌడీయిజం ఎంత తీవస్థాయిలో పెరిగిందో మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ అర్థం చేసుకోవాలి. మహేందర్ యాదవ్ తో పాటు దాదాపు 20 మంది వరకు గూండాలతో నాలుగు సార్లు దాడికి పాల్పడ్డారంటే శాంతి భద్రతలో విఘాతం కలిగించడం కాదా ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించకుంటే రేపు బహిరంగంగా హత్యలు చేసే పద్ధతిని ఎంచుకుంటారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాడిలో పాల్గొన్న వాళ్లు గంజాయి, మద్యం సేవించారన్న అనుమానాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు వాళ్లకు రక్త పరీక్షలు చేయించాలని, ఇలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికార పార్టీ కి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జ్ మధుయాష్కీ గౌడ్ అండ ఉందనే ధైర్యంతో కొందరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ప్రజలకు రక్షణ ఎక్కడ దొరుకుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే విధంగా వ్యవహరించే వారిపై కాంగ్రెస్ ప్రభుత్వం రాజీపడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రాజకీయ నాయకులము అంటూ రౌడీయిజం చేస్తూ విర్రవీగుతూ మీడియా స్వేచ్ఛపై దాడులు సహించబోమని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం స్పష్టం చేసింది.

జర్నలిస్టు దామెర నాగ ఫణీంద్రపై జరిగిన దాడిని ఖండిస్తూ పలువురు పాత్రికేయులు సంఘీభావం ప్రకటించారు. ఈ ఘటనలో బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తున్నారుఇదే క్రమంలో టీజేఎస్ఎస్ ప్రతినిధులు గౌటి రామకృష్ణ,గంగి కృష్ణ,సతీష్, వాణి సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో అధికారులను కలిసి,దాడికి సంబంధించి హత్యాయత్నం కేసు నమోదు చేసి నిందితులను వెంటనే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. దాము మహేందర్ యాదవ్ రౌడీయిజం పై కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం, అధ్యక్షుడు మహేష్ గౌడ్ స్పందించి, వాస్తవాలను వెలికితీసి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడినందుకు క్రమశిక్షణ చర్యలు తీసుకొని,పార్టీ ప్రతిష్ఠకు భంగం కలిగించే వారిని సస్పెండ్ చేయాలని పలువురు జర్నలిస్టులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు నిష్పాక్షికంగా విచారణ జరిపి వాస్తవాలను బయటపెట్టి, నిందితులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలన్నదే ప్రజలు, జర్నలిస్టు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## జవాబుదారీతనం కోల్పోవడంతోనే ...

# ప్రజా ఉద్యమాలు !

**జూలై 27 ((ప్రజావినికిడి):**
దేశంలో యువత తక్షణ స్పందన కోరుకుంటోంది. సమస్యలపై తక్షణ చర్యలను కోరుతోంది. రాజకీయ నాయకులు లేదా పాలకులు సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారు. కావాలనే తాత్సారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరాశా, నిస్పృహలు ఉన్నాయి. ఏ సమయంలో చేయాల్సిన పనిని అప్పుడే చేయడం లేదు. నాన్చివేత ధోరణి కారణంగా దేశం అడుగు ముందుకు వేయడం లేదు. జిఎస్టీని తీసుకుని వచ్చి గొప్పలు చెప్పారు. ప్రజలు దీనికి బలవుతున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు జిఎస్టీ శ్లాబ్‌లను తగ్గించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహార ధరలు పెరుగుతున్నా పట్టింపు లేదు. మందుల మాఫియాను అరికట్టడం లేదు. అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలూ కాదు..అంతం కూడా కాదని పాలకులు గుర్తించాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకుల భావిస్తే అంతకుమించి మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొచ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు. ఆరోరోజు కూడా విపక్షాలు ప్రధాని మోడీ, అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సభాసమయాన్ని వృధా చేస్తున్నాయి. ఇది ప్రజల సమయం, ప్రజలు ఇచ్చిన అధికారం అని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే..పార్లమెంటులో గబ్బిలాల్లా ఏళ్ల తరబడి పట్టుకుని వేళ్లాడుతున్న నేతలను కూడా తొలగించడానికి ఉద్యమించక తప్పదేమో. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో అనేక సందర్భాలలో జరిగాయి. దశాబ్దాల క్రితం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పుడే ఎందుకింత ఉద్యమం జరిగిందంటే కారణం యువతలో ఉన్న ఆక్రోశమని గుర్తించాలి. నాయకుల తీరుపట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరాశా నిస్పృహలు పెరిగిపోతున్నాయని గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే మూల స్తంభాలు తమ బాధ్యతల నుంచి దూరం జరగడం కూడా ప్రస్తుత




దుస్థితికి కారణం.చట్టసభల్లో సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కారం చూపడం లేదు. అసలు సమస్యలనే గుర్తించడం లేదు. ఇకవాటిపై చర్చల గురించి ఆలోచన తరవాత. ప్రధాన ప్రతిపక్షం సమస్యలపై చర్చ చేయకుండా సభను స్తంభింప చేయడం మాత్రమే చేస్తోంది. అధికార పక్షం ప్రజల సమస్యలకు జవాబు ఇవ్వండ లేదు. కేవలం తమ స్వప్రయోజనాల కోసం పార్లమెంటును నడపుతున్నారా అన్న భావన కులుగుతోంది. బొద్దింకలు చేపట్టిన ఆందోళన విరమణతో ప్రస్తుత సమస్య తాత్కాలికంగా సమసిపోతే పోవచ్చు. కానీ ప్రధాన వ్యవస్థలు తమ బాధ్యతను గుర్తించి మెలగని పక్షంలో మరో సమస్య వచ్చినప్పుడు ఆందోళనలు ఇంతకు మంచి ఊపందుకుంటాయి. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్నందువల్లే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. దానిని బలహీనపరచడమంటే ప్రజాస్వామ్యం మనుగడే ప్రమాదంలో పడుతుంది. వ్యవస్థలకు వ్యతిరేకంగా కాకుండా వాటిల్లో జవాబుదారీ తనాన్ని తీసుకురావడానికి పోరాడవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్నది అదే కనుక నేతలు తమ పద్దతిని మార్చుకుంటే మంచిది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక సామాన్యుడైన అభిజీత్ దీప్కే ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీ వెనుక నిలబడడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలు ఓ రకంగా తమ ఉనికిని కోల్పోయానే చెప్పాలి. వారు చేయాల్సిన పనిని వారి పార్టీలు చేయలేకపోయాయి. ఈ దుస్థితి ఎందుకొచ్చిందో రాజకీయ పార్టీలు ప్రశ్నించుకోవాలి. సామాన్య ప్రజలు చేపట్టిన ఆందోళనకు దిగి రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో పాలకులు కూడా గ్రహించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను, ప్రత్యర్థులను భయపెడుతూ ఎంతో కాలం మనుగడ సాగించలేమని పాలకులు గుర్తించాలి. ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలను ఆచరించి అమలు చేస్తామన్న నమ్మకాన్ని పాలకులు ప్రజల్లో కల్పించాలి. . పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన తరవాతనే కేంద్ర ప్రభుత్వ పెద్దలు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్ని కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశాబ్దాలుగా సమస్యలను నానపెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకులు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్మకు జవాబుదారీ తనాన్ని అలవర్చుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళనలు మరింత ఉదీథంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. దానిని అధిగమించకపోతే పాలకులకు ఎదురుదెబ్బలు తప్పవు..

---------------

## ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

### శాకంబరిగా దర్శనమిస్తున్న దుర్గమ్మ



**విజయవాడ,జులై 27(ప్రజావినికిడి): :** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అలంరాంతో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణమంతా కూరగాయలతో అలకరించారు. ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా శాకంబరీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు పండి, దేశం సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రతి ఏడాది శాకంబరీ ఉత్సవాలను నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో శాకంబరీ దేవిగా దుర్గమ్మ దర్శనమిస్తారు. ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మ సన్నిధికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. అమ్మవారి ఒంటి మీద నుంచి తీసిన శాఖాలతో కదంబ ప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు పంపిణీ చేస్తారు. కదంబ ప్రసాదాన్ని స్వీకరిస్తే అనారోగ్యాలు పోయి ఆరోగ్యంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఆగస్ట్‌లో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు

### కసరత్తు చేస్తున్న ప్రభుత్వం

**హైదరాబాద్,జూలై27(ప్రజావినికిడి):** రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలను ఆగస్టులో నిర్వహించే అవకాశం ఉన్నది. మార్చిలో బడ్జెట్ సమావేశాలు ముగిసిన తర్వాత ఇప్పటి వరకు సమావేశాలు జరుగలేదు. సాధారణంగా సమావేశానికి, సమావేశానికి మధ్య ఆరు నెలలు మించవద్దు. ఈ లెక్కన సెప్టెంబర్‌లోపు శాసనసభ సమావేశాలు జరుగాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆగస్టులో కనీసం వారం రోజులపాటు శాసనసభ సమావేశాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నది. అన్నీ అనుకూలిస్తే ఆగస్టు 17 నుంచి సమావేశాలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తున్నది. లేక పోతే ఆగస్టు 24 నుంచి జరగవచ్చని అంటున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఆదివారం కొన్ని జాతీయ మీడియా చానళ్లతో మాట్లాడుతూ.. ఆగస్టులో శాసనసభ సమావేశాలు పెడ్తామని, ఈ సమావేశాల్లో.. ఎంపీ, ఎమ్మెల్యేలుగా పోటీచేసే వారి కనీస వయోపరిమితిని 25 ఏండ్ల నుంచి 21 సంవత్సరాలకు తగ్గించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ఒక తీర్మానం పంపిస్తామని తెలిపారు. ఈ సమావేశాల్లో మరికొన్ని తీర్మానాలు, బిల్లులు పెట్టే అవకాశం ఉన్నది. శాసనసభ, శాసనమండలిలో ఆధునీకరించిన భవన సముదాయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆగస్టులో ప్రారంభించనున్నారు. ఇటీవల శాసనసభకు వచ్చిన రేవంత్‌రెడ్డి.. పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సెంట్రల్ హాల్ సహా మంత్రుల చాంబర్ల పునర్నిర్మాణ పనులను ఆగస్టు 10లోగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

## సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

### శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ సిఎం పవన్




**అమరావతి,జూలై 27(ప్రజావినికిడి):** సీఆర్పీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్‌కు చెందిన ధైర్యవంతులైన జవాన్లకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దేశం చూసే ప్రతి శాంతియుత సూర్యోదయం.. చీకటి వేళల్లోనూ మెలకువగా ఉండే జవాన్ల ధైర్యంతో భద్రంగా ఉందన్నారు. వారి అచంచలమైన ధైర్యం, సాటిలేని క్రమశిక్షణ, నిస్వార్థ సేవ భారతదేశ అంతర్గత భద్రతకు ఒక శాశ్వతమైన స్తంభంగా నిలిచాయని కొనియాడారు. ఉగ్రవాదంతో పోరాడటంలో, వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో, ప్రజాస్వామ్య సంస్థలను పరిరక్షించడంలో, ప్రకృతి వైపరీత్యాలకు స్పందించడంలో, లేదా సంక్షోభ సమయాల్లో పౌరులను రక్షించడంలో అయినా సీఆర్పీఎఫ్ ఎల్లప్పుడూ అసాధారణ శౌర్యంతో దేశం పట్ల అచంచలమైన నిబద్ధతతో ముందు వరుసలో నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రతి యూనిఫాం త్యాగానికి ప్రతీక అని.. ప్రతి మిషన్ స్వార్థానికి అతీతమైన కర్తవ్యాన్ని ప్రతిబింబిస్తోందని, ప్రతి ధైర్యసాహసాల చర్య దేశ విశ్వాసాన్ని, ఐక్యతను బలపరుస్తోందని అన్నారు. ధైర్యవంతులైన సీఆర్పీఎఫ్ సిబ్బంది కుటుంబాలకు కూడా పవన్ వందనం తెలిపారు. వారి నిశ్శబ్ద త్యాగాలు, స్థిరమైన మద్దతు ప్రతి సీఆర్పీఎఫ్ యోధుని సంకల్పాన్ని బలపరుస్తాయని ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## కోలుకుంటున్న పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల

**అమరావతి,జూలై 27(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కోలుకుంటున్నారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. శనివారం హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రిలో చేసిన శస్త్ర చికిత్స విజయవంతమైంది. ఇటీవల కొద్దిరోజులు తీవ్ర కడుపునొప్పితో బాధపడిన ఆమె ఉదయం ఆస్పత్రిలో చేరగా వైద్యులు వెంటనే పరీక్షలు జరిపి.. శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడ ఉందని ధ్రువీకరిస్తూ ఏపీసీసీ అధికారిక ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేసింది. కాగా, ఈ విషయం తెలుసుకున్న సీఎం చంద్రబాబు.. షర్మిల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. షర్మిల సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు ఎక్స్‌లో పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ కూడా షర్మిల త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



## అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు

### వరుసపెట్టి దాడులు చేస్తున్న ఎసిబి -వందల కోట్లలో అక్రమాస్తుల గుర్తింపు

**హైదరాబాద్,జూలై 27(ప్రజావినికిడి):**
రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ మరోమారు కొరడా ఝుళిపిస్తోంది. ఇటీవలి కాలంలో వరుసపెట్టి పెద్దపెపద్ద చేపలను పట్టేస్తోంది. చిన్నాచితక కేసులు నమోదు అవుతున్నా, పెద్ద చేపల విషయంలో ఎసిబి పక్కాగా సమాచారం సేకరించి దాడులు చేస్తోంది. దాడుల్లో వందల కోట్ల ఆస్తులను గుర్తించి సీజ్ చేస్తోంది. అవినీతి పట్ల ప్రభుత్వం కూడా కఠినవైఖరి అవలంబిస్తున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రజలతో నిత్యం సంబంధం ఉండే శాఖల్లో అవినీతి ఎక్కువగా ఉందనే ఆరోపణల నేపథ్యంలో అవినీతి నిరోధక శాఖ ఆయా శాఖల అధికారులపై దృష్టి కేంద్రీకరించింది. ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్‌కు వచ్చిన ఫిర్యాదులు, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ విభాగాల నుంచి అందిన సమాచారం ఆధారంగా ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టిన 100 మంది అధికారులపై నిఘా కొనసాగుతోంది.
ఇప్పటికే 65 మంది అధికారులపై ప్రాథమిక స్థాయిలో సమాచారం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది.
ఏసీబీ దృష్టిలో అత్యధికంగా రెవెన్యూ, పోలీస్, జీహెచ్ఎంసీ, ఆర్టీఏ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ శాఖలు ప్రజలకు నేరుగా సేవలు అందించే విభాగాలు కావడంతో



లంచాలు, అక్రమ లావాదేవీలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని గతంలో వచ్చిన ఆరోపణలు సూచించాయి.
కేవలం ఫిర్యాదుల ఆధారంగా కాకుండా గత ఆరు నెలలుగా అనుమానిత అధికారుల ఆర్థిక లావాదేవీలు, స్థిరాస్తులు, బ్యాంకు ఖాతాలు, కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న ఆస్తులు, బినామీ లావాదేవీలు వంటి అంశాలపై ఏసీబీ నిఘా పెట్టినట్లు సమాచారం. దీని కోసం వీడియో రికార్డింగ్‌లు, డాక్యుమెంటరీ ఆధారాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, బ్యాంకింగ్ లావాదేవీలు వంటి సాక్ష్యాలను సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. పక్కా ఆధారాలు లభించిన తర్వాతే దాడులు, కేసులు నమోదు చేసే విధానాన్ని ఏసీబీ అనుసరిస్తోంది.ఇటీవలి కాలంలో ఆదాయానికి మించిన ఆస్తులు కేసుల్లో పలువురు ప్రభుత్వ అధికారులపై కేసులు నమోదు చేసిన ఏసీబీ ఇప్పటికే 10 మందిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు సమాచారం. ఈ చర్యలు మిగతా అధికారుల్లోనూ ఆందోళన కలిగిస్తున్నాయి. అవినీతిని ఏ మాత్రం ఉపేక్షించబోమని ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఏసీబీకి స్వేచ్ఛ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. శిక్షలు కఠినంగా ఉంటేనే మిగతా అధికారులకు హెచ్చరికగా నిలుస్తాయని ప్రభుత్వ పెద్దలు కూడా అభిప్రాయపడినట్లు సమాచారం. అవినీతిని అరికట్టడంలో ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైనది. లంచం డిమాండ్ చేసిన అధికారులు లేదా అక్రమాస్తులపై విశ్వసనీయ సమాచారం ఉంటే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ లేదా ఇతర అధికారిక మార్గాల ద్వారా ఫిర్యాదు చేయాలని అధికారులు తరచూ సూచిస్తున్నారు. అవినీతి కేసుల్లో దాడులు నిర్వహించడం ఒక దశ మాత్రమే. అనంతరం ఆస్తుల మూలాలను నిరూపించడం, కోర్టులో బలమైన సాక్ష్యాలను సమర్పించడం, చివరకు శిక్షలు పడేలా చేయడం మరింత కీలకమైన ప్రక్రియ. గతంలో కొన్ని కేసులు సాక్ష్యాల లేమితో బలహీనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందువల్ల ఈసారి పక్కా ఆధారాలతోనే ముందుకు వెళ్లాలని ఏసీబీ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

### -చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం

**న్యూఢిల్లీజూలై 27(ప్రజావినికిడి): :** నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ



హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.



# సెప్టెంబర్‌లో మహేంద్రగిరి వారాహి

సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్ల చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.

# ఆదర్శకుటుంబంలో చిట్టిబాబు గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

-------







# త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ముగ్గురు స్టార్ హీరోయిన్లు ఒకే సినిమాలో భాగం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' కథ మాఫియా ప్రపంచం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఓ శక్తివంతమైన డాన్ జీవితాన్ని కేంద్రంగా చేసుకుని యాక్షన్, ఎమోషన్స్, థ్రిల్లింగ్ మలుపులతో కథ సాగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అట్లీ తన గత చిత్రాల మాదిరిగానే కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భారీ విజువల్ ట్రీట్‌ను అందించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.

# పొలిమేర-3 లో అర్జున్



టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. మొదటి భాగం విజయంతో ఉత్సాహంగా రెండో భాగాన్ని థియేటర్ల కోసం భారీ స్థాయిలో రూపొందించారు. 'పొలిమేర 2' విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. మిస్టరీ, హారర్, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది.ఇప్పుడు మూడో భాగం గత రెండు చిత్రాల కంటే మరింత భారీ స్థాయిలో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' చిత్రంతో అర్జున్ సర్జా మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# లావణ్యపై బాడీ షేమింగ్..
## అండగా నిలిచిన మెగా ఫ్యాన్స్



మెగా కుటుంబ కోడలు, నటి లావణ్య త్రిపాఠి తాజాగా బాడీ షేమింగ్‌కు గురయ్యారు. ప్రసవం అనంతరం ఆమె శరీర ఆకృతిలో వచ్చిన మార్పులపై సోషల్ మీడియా వేదికగా కొందరు నెటిజన్లు ప్రతికూల వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ ట్రోల్స్‌ను గట్టిగా తిప్పికొడుతూ లావణ్యకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.ఇటీవల ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన లావణ్య, మునుపటి కంటే కాస్త బొద్దుగా కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెలుగులోకి రావడంతో కొందరు నెటిజన్లు ఆమెను లక్ష్యంగా చేసుకుని 'లావుగా అయ్యారు', 'ఆంటీలా కనిపిస్తున్నారు' అంటూ అనుచితంగా వ్యాఖ్యానించారు.
మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకున్న లావణ్య, 2025 సెప్టెంబర్‌లో మగబిడ్డ (వాయువ్ తేజ్)కు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఆమె సినిమాలకు దూరంగా ఉంటూ తన సమయాన్ని పూర్తిగా మాతృత్వానికే కేటాయిస్తున్నారు. సాధారణంగా ప్రసవం తర్వాత హార్మోన్ల మార్పుల కారణంగా మహిళల శరీర బరువు పెరగడం అత్యంత సహజమైన విషయం.ఈ నేపథ్యంలో, ఒక నూతన తల్లిపై ఇటువంటి విమర్శలు చేయడం శోచనీయమని మెగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రసవానంతరం మహిళల శరీరంలో మార్పులు రావడం సహజం. గతంలో ఐశ్వర్య రాయ్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర కథానాయికలు కూడా ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు. సెలబ్రిటీలైనా, సామాన్యులైనా ప్రసవం తర్వాత తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ బాడీ షేమింగ్ సంస్కృతికి స్వస్తి పలకాలి" అంటూ వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం లావణ్యకు మద్దతుగా మెగా అభిమానులు చేస్తున్న పోస్టులు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి.




# 'ఇండియన్ ఐడల్ 16' విన్నర్ జ్యోతిర్మయి నాయక్..!

ప్రముఖ సింగింగ్ రియాలిటీ షో 'ఇండియన్ ఐడల్ సీజన్ 16' విజేతగా ఒడిశాకు చెందిన జ్యోతిర్మయి నాయక్ నిలిచారు. నిన్న అట్టహాసంగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో ఆమె రూ. 20 లక్షల నగదు బహుమతిని కూడా గెలుచుకున్నారు. ఫైనల్‌లో తనిష్క్ శుక్లా, అన్షికా చోంకర్, మన్‌రాజ్ వీర్ సింగ్, మైస్కమ్ బోసు, సుహైల్ సూఫీలతో పోటీపడి జ్యోతిర్మయి విజేతగా అవతరించారు. ఇండియన్ ఐడల్ చరిత్రలో ఒడిశా నుంచి టైటిల్ గెలుచుకున్న తొలి కంటెస్టెంట్‌గా ఆమె రికార్డు సృష్టించి, తన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.

**విజేత ప్రస్థానం..**

ఒడిశాలోని భువనేశ్వర్‌కు చెందిన 25 ఏళ్ల జ్యోతిర్మయి నాయక్, ఇండియన్ ఐడల్ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందకముందే ఒడిశా ప్రాంతీయ సంగీత పరిశ్రమలో సుపరిచితురాలు. ఆమె ఒక గాయని మాత్రమే కాదు, శిక్షణ పొందిన మ్యూజిక్ థెరపిస్ట్ కూడా. సంగీతం ద్వారా మానసిక, భావోద్వేగ సమస్యలకు చికిత్స అందించడంలో ఆమెకు నైపుణ్యం ఉంది. 'ఎపిక్ ఆరా లైఫ్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్ కథనం ప్రకారం.. రూర్కెలాలో జన్మించిన జ్యోతిర్మయి తల్లిదండ్రులు చక్రధర్ నాయక్, గౌరీ నాయక్. సంగీతంపై మక్కువ ఉన్న ఆమె తండ్రి, ఆమెను వృత్తిపరంగా ఈ రంగంలో ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు.'డెక్కన్ క్రానికల్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిర్మయి తన సంగీత ప్రయాణం గురించి పంచుకున్నారు. మూడో తరగతిలో ఉన్నప్పుడే రూర్కెలాలో బుద్ధ ప్రసాద్ రావు వద్ద హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం ప్రారంభించినట్లు తెలిపారు. భువనేశ్వర్ వెళ్లాక తన ప్రస్తుత గురువు బాలకృష్ణ భైరా వద్ద శిక్షణ కొనసాగించారు. అదే సమయంలో గురు శారదా ప్రసన్న సాహు వద్ద బాలీవుడ్ పాటలపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. "ఆయన 2023లో మరణించినా, ఆయన బోధనలు నన్ను నడిపిస్తూనే ఉన్నాయి. పాటను ఎలా పాడాలో కాదు, భావాలను ఎలా అందంగా పలికించాలో ఆయన నేర్పించారు" అని జ్యోతిర్మయి గుర్తుచేసుకున్నారు.జ్యోతిర్మయి భువనేశ్వర్‌లోని కీట్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. ఆ తర్వాత చెన్నై స్కూల్ ఆఫ్ మ్యూజిక్ థెరపీ నుంచి సర్టిఫికేషన్ పొందారు. భవిష్యత్తులో అలియా భట్, దీపికా పదుకొణెలకు ప్లేబ్యాక్ సింగర్‌గా పాడాలనేది తన కల అని ఆమె తెలిపారు. "ఇండియన్ ఐడల్ గెలవడం ఒక కల నిజమైనట్లుగా ఉంది" అని తన ఆనందాన్ని పంచుకున్నారు.



# సూపర్ స్టార్ మనవడి ధీమా..
## నటుడిగానే నా ప్రయాణం అంటున్న జై కృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేశ్ బాబు సోదరుడు రమేశ్ బాబు తనయుడు జై కృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. నటుడిగా తనను తాను నిరూపించుకుని, ఇండస్ట్రీలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడమే తన లక్ష్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జై కృష్ణ హీరోగా నటిస్తున్న తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' విడుదల కానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రాషా తడానీ కథానాయికగా నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీనియర్ నటుడు మోహన్ బాబు ఈ సినిమాలో ఒక శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం జులై 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ఈ సందర్భంగా జై కృష్ణ మాట్లాడుతూ, "దర్శకుడు అజయ్ గారు తీర్చిదిద్దిన పాత్రలు, భావోద్వేగాలు చాలా సహజంగా ఉన్నాయి. ఈ సినిమా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని నమ్ముతున్నాను. నటుడిగా నా ప్రతిభను చాటుకోవడానికి ఇది ఒక చక్కని కథ. మంచి సినిమాలు చేసే నటుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే నా తపన," అని పేర్కొన్నారు.దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ, "మహేశ్ బాబు గారి తరహాలోనే జై కృష్ణ కూడా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలం నిలిచిపోయే కథానాయకుడు అవుతాడు. సినిమా నేను అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది," అని ధీమా వ్యక్తం చేశారు. నటుడు నరేశ్ విజయకృష్ణ మాట్లాడుతూ, కృష్ణ గారి వారసత్వాన్ని జై కృష్ణ ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకెళ్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నటులు బ్రహ్మాజీ, వడ్లమాని శ్రీనివాస్, సినిమాటోగ్రాఫర్ జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613